తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-05- జనవరి 2026 | సంపుటి : 3 | సంచిక : 218 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




# ముంబైలో న్యాయవాదితో సీఎం రేవంత్ భేటీ

- పోలవరం, నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా తెలంగాణ లీగల్ ఫైట్
- నేడు సుప్రీంకోర్టులో కీలక వాదనలు
- సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీతో సీఎం రేవంత్, ఉత్తమ్ భేటీ
- తెలంగాణ తరపున బలమైన వాదనలపై చర్చలు
- సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతులు లేకుండానే డీపీఆర్ సన్నాహాలు

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న పోలవరం, నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేస్తోంది. ఈ క్రమంలో నేడు సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి.

మిగతా 2లో

# పెద్దతండా అభివృద్ధికి రూ.14 కోట్లు..

- చిన్నతండలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం
- పేదల భద్రత కోసం అనేక పథకాలు అమలు: మంత్రి పొంగులేటి
- కేసీఆర్ ప్రభుత్వంపై హాస్టల్ భోజనంపై విమర్శలు
- ఇందిరమ్మ ప్రభుత్వంలో మెస్, కాస్మొటిక్ చార్జీల పెంపు
- అభివృద్ధి–సంక్షేమం రెండు కళ్లలా కొనసాగుతున్న పాలన
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బొమ్మలు చూపించం
- ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం: మంత్రి స్పష్టం

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):



ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దతండాలో రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ టెంపుల్ సిటీ చిన్నతండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో



## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాము విసిరేందుకు ప్రయత్నం..

# పాతబస్తీలో కలకలం

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఓ ఆటో డ్రైవర్ ట్రాఫిక్ పోలీసులపై పాము విసిరేందుకు ప్రయత్నించిన ఘటన పాతబస్తీ చంద్రాయణగుట్ట చౌరస్తా వద్ద కలకలం రేపింది. మద్యం సేవించి వాహనం నడుపుతున్నాడన్న అనుమానంతో ట్రాఫిక్ పోలీసులు ఆటోను ఆపి బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో డ్రైవర్‌కు 150 రీడింగ్ రావడంతో ఆటోను సీజ్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ సమయంలో మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ ఒక్కసారిగా ఆటోలో నుంచి పామును తీసి పోలీసులపైకి విసిరే ప్రయత్నం చేశాడు.

2లో



## తెలంగాణ నదీజలాల విషయంలో కాంగ్రెస్ ద్రోహాలు..

- నదీ జనాలు–కాంగ్రెస్ ద్రోహాలపై కేటీఆర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- చెక్‌డ్యామ్‌లను పేల్చిన మాజీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శ
- కరువు నేలల్లో జీవకళ తెచ్చిన కేసీఆర్ గొప్పతనం గుర్తు చేశారు
- రేవంత్ రెడ్డిపై కేసీఆర్‌కు అవమానం కలిగించే వ్యాఖ్యలు
- 420 హామీలిచ్చి ఎగవేసిన కాంగ్రెస్‌ను 420 సార్లు ఉరితీయాలన్న వ్యాఖ్య
- తెలంగాణపై సమైక్య వాదుల బూట్లు పాలిష్ చేసిన అల్లుడి చేతిలో ఉండటం బాధ
- రేవంత్‌కి బేసిన్లు, బేసిక్స్ తెలియదు: కేటీఆర్

2లో

# అసెంబ్లీలో కట్టుకథలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టిన కాంగ్రెస్ పార్టీ
- నల్లగొండ జిల్లాకు మరణశాసనం రాసింది కాంగ్రెస్‌నే: హరీష్‌రావు
- కృష్ణా జలాలపై తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- పాలమూరు వలసలకు కారణం కాంగ్రెస్ పాలన
- విభజన చట్టం సెక్షన్-84తో తెలంగాణకు అన్యాయం
- 11వ షెడ్యూల్‌లో ప్రాజెక్ట్‌లను ఎందుకు పెట్టలేదు?
- పాలమూరు–రంగారెడ్డి, డిండి ప్రాజెక్ట్‌లపై కుట్రపూరిత నిర్లక్ష్యం
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్ కక్ష
- గోదావరి–బనకచర్ల ప్రాజెక్ట్‌పై లోపాయికారి ఒప్పందం ఆరోపణ
- కాంగ్రెస్ పాలనలో 6.64 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు
- బీఆర్ఎస్ హయంలో 48.74 లక్షల ఎకరాలకు సాగునీరు
- కాంగ్రెస్ హయాంలో ఒక్క డీపీఆర్ కూడా పంపలేదు
- బీఆర్ఎస్ ప్రభుత్వమే అత్యధిక కృష్ణా నీళ్ల వినియోగం



హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుకథలు చెప్పారని ఆరోపించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అంటూ ఘాటు విమర్శలు చేశారు. నల్లగొండ జిల్లాకు మరణ శాసనం రాసింది కూడా కాంగ్రెస్ పార్టీనే అంటూ సంచలన ఆరోపణలు చేశారు.

మిగతా 2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు..

# ఎమ్మెల్సీ నవీన్‌రావుకు సిట్ నోటీసులు

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ నవీన్‌రావుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు ఇచ్చింది. ఆదివారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాలని నోటీసులు ఇవ్వగా.. ఆయన విచారణకు హాజరయ్యారు. డివైజ్‌తో ట్యాపింగ్ చేసినట్లు నవీన్‌రావుపై ఆరోపణలు ఉన్నాయి.

2లో

# హరీష్‌రావుపై కవిత హాట్ కామెంట్స్.. అసెంబ్లీ వాకౌట్‌పై తీవ్ర విమర్శలు

## హరీష్‌రావుపై కవిత ఘాటు వ్యాఖ్యలు.. అసెంబ్లీ వాకౌట్, కృష్ణా జలాలపై ప్రశ్నల వర్షం

- హరీష్ రావుపై మరోసారి కవిత హాట్ కామెంట్స్
- వ్యక్తిగత వ్యాఖ్యలకే సభ బైకాట్ చేస్తారా? అని ప్రశ్న
- వాకౌట్ చేసి మళ్లీ సభకు రావచ్చు కదా?: కవిత
- బిల్లుల చర్చలో ప్రతిపక్షం లేకపోవడం సరికాదని వ్యాఖ్య
- సభ నుంచి వాకౌట్ నిర్ణయం హరీష్ రావుదేనా?
- బీఆర్ఎస్‌లో హరీష్ రావు గుంపు తయారుచేస్తున్నారని ఆరోపణ
- హరీష్ నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు నష్టం
- అసెంబ్లీలో కృష్ణా నీటి వాటాలపై చర్చే లేదని విమర్శ
- ఆల్మట్టి ఎత్తు పెంపుపై ప్రభుత్వం నిర్లక్ష్యం
- తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్ణాటకతో పేచీపై ప్రశ్నలు
- సీఎం రేవంత్‌పై కవిత ఘాటు వ్యాఖ్యలు
- అప్పర్ భద్ర జాతీయ హోదా తొలగింపుపై అసెంబ్లీ తీర్మానం డిమాండ్



హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మరోసారి హరీష్ రావుపై హాట్ కామెంట్స్ చేశారు. వ్యక్తిగతంగా హరీష్ రావును ఒక్క మాట అంటే సభని బైకాట్ చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఆ అంశంపై వాకౌట్ చేస్తే.. తరువాత సభకు రావొచ్చు కదా? అని అన్నారు. ఆదివారం నాడు సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన కవిత.. అసెంబ్లీ జరిగిన తీరుపైనా.. హరీష్‌రావుపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా? అని ప్రశ్నించారామె.

మిగతా 2లో



# పెద్దపల్లి అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.4,500 కోట్లు తెచ్చా: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

పెద్దపల్లి పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలోని సొంత పార్టీ ఎమ్మెల్యేలతో తనకెలాంటి విభేదాలు లేవని, రెండేళ్ల పదవీ కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.4500కోట్లు మంజూరు చేయించానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోడ్లు, రైల్, వాయుమార్గాల సౌకర్యాలపై దృష్టి పెట్టానన్నారు. పలు రైల్వే స్టేషన్‌లో రైళ్ల హాల్టింగ్ కల్పించానన్నారు.

మిగతా 2లో

# పాలమూరుకు న్యాయం బీజేపీతోనే సాధ్యం..

- రెండేళ్లలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఖాయం: ఎంపీ రఘునందన్
- పాలమూరు ప్రజలకు న్యాయం బీజేపీతోనే సాధ్యం
- అసెంబ్లీ చర్చలు వ్యక్తిగత దూషణలు కాకుండా సబ్జెక్టుపై జరగాలి
- పాలమూరు, కృష్ణా జలాలపై చర్చకు దూరంగా అధికార–విపక్షాలు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యం
- పాలమూరు బిడ్డ సీఎం రేవంత్‌పై ప్రజలకు నిరాశ
- రెండు పార్టీలకూ విజన్ లేదని విమర్శ

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):



రెండేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ లోక్‌సభ సభ్యుడు ఎం. రఘునందన్ రావు జోస్యం చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే పాలమూరు ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీలో చర్చలను వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా సబ్జెక్టు మీదనే జరపాలంటూ అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఆయన సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఐబీ గెస్ట్ హౌస్‌లో బీజేపీ నియోజకవర్గం ముఖ్య నేతల సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి పాల్గొన్నారు.

మిగతా 2లో



# వెనిజువెలా ఘటన.. భారత్ రియాక్షన్ ఇదే..!

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

వెనిజువెలాలో ప్రస్తుత పరిస్థితులపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసింది. వెనిజువెలాలోని ఇండియా ఎంబసీ అక్కడి భారతీయులకు అన్ని విధాలుగా సహాయం చేస్తుందని తెలిపింది.

శుక్రవారం వెనిజువెలాపై అమెరికా ఆకస్మిక దాడులు జరిపింది. ఆ దేశంలోని కరాకస్ నగరంపై మిస్సైళ్లతో విరుచుకపడింది.

8లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ముంబైలో న్యాయవాదితో సీఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

దీనికి ముందుగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముంబైలో సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించేందుకు చర్చలు జరిగాయి. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఫర్ తెలంగాణ సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో ఈ వివరాలు పంచుకుంది. సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతులు లేకుండా డీపీఆర్ సన్నాహాలు, గోదావరి ట్రిబ్యునల్ అవార్డు, ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ఉల్లంఘనలు, తెలంగాణలో ముంపు ప్రమాదం. అలాగే ఈ ప్రాజెక్టు పోలవరం డ్యామ్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి నల్లమల్ల సాగర్‌కు తరలించేలా రూపొందించారని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ ప్రాజెక్టులు తెలంగాణకు హానికరమని, న్యాయస్థానంలో తగిన ఆధారాలతో పోరాడుతామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# అసెంబ్లీలో కట్టుకథలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ భవన్‌లో కృష్ణా జలాలపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తోంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..'అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పార్టీ. నల్లగొండ జిల్లాకు మరణశాసనం రాసింది కూడా కాంగ్రెస్ పార్టీనే. విభజనలో సెక్షన్84 పెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారు. 11వ షెడ్యూల్‌లో మన ప్రాజెక్ట్‌లను ఎందుకు పెట్టలేదు?. కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకున్నారు. పాలమూరురంగారెడ్డి, డిండి ప్రాజెక్ట్‌లను 11వ షెడ్యూల్‌లో పెట్టకపోగా విభజన చట్టంలో రక్షణ కల్పించామని సీఎం చెబుతున్నారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్ట్‌కు లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు.
కుట్రపూరితంగా ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద సీఎం రేవంత్ కక్ష గట్టారు.. పాలమూరుపై పగబట్టారు. కాంగ్రెస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటోంది. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు. రేవంత్ ప్రభుత్వం తెలంగాణకు ద్రోహం చేస్తోంది. కుట్రపూరితంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. 200414 వరకు కాంగ్రెస్ పాలనలో 6.64 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారు. గడిచిన తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 48.74 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది. పాలమూరు ఎత్తిపోతలు, డిండి ప్రాజెక్ట్‌లను కొనసాగిస్తామని కేసీఆర్ స్పష్టంగా చెప్పారు.
చంద్రబాబు ముఖం మీదే కేసీఆర్ చెప్పారు.. టెలిమెట్రీ పెట్టాలని కేసీఆర్ ఎప్పుడో ఒప్పించారు. 2016లోనే టెలిమెట్రీ ఏర్పాటు చేశారు. సొంత ప్రాంతానికే రేవంత్ అన్యాయం చేస్తున్నారు. శాసన సభను రేవంత్ తప్పుదోవ పట్టించారు. తనకు అనుకూలంగా ఉన్న పేజీలను చదివారు. సభలో అసలైన పేజీలను రేవంత్ చదవకుండా వదిలేశారు. ఫస్ట్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లోనే ట్రిబ్యునల్ ఏర్పాటుపై ప్రశ్నించాం. రాష్ట్రం ఏర్పడిన 42 రోజుల్లోనే నీటి హక్కులపై కేంద్రాన్ని నిలదీశాం. కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్రమే ముఖ్యం. పోతిరెడ్డిపాడు అక్రమ ప్రాజెక్ట్ అని ఆనాడే కేసీఆర్ చెప్పారు. చంద్రబాబు ముఖం మీదే బల్లగుద్దినట్టు కేసీఆర్ మాట్లాడారు. ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు చెప్పారు. తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్. రేవంత్ రెండేళ్లలోనే కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పచెబుదామంటారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు రేవంత్, చంద్రబాబు లోపాయికారి ఒప్పందం కుదిరింది అని విమర్శించారు.
అసెంబ్లీలో అబద్ధాలు ఆడినందుకు రాజీనామా చేయాలి. కాంగ్రెస్ మాత్రం ఒక్క ప్రాజెక్ట్ డీపీఆర్ కూడా కేంద్రానికి పంపించలేదు. మీ పాలనలో మూడు డీపీఆర్‌లు వెనక్కి వచ్చాయి. అరెంజ్‌మెంట్, అగ్రిమెంట్‌కు తేడా తెలియకుండా విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కేంద్రానికి 11 ప్రాజెక్ట్‌ల డీపీఆర్‌లను పంపించాం. ఏడు ప్రాజెక్ట్‌లకు అనుమతి తీసుకొచ్చాం. తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేశారంటే ఎవరైనా నమ్ముతారా?. రేవంత్ అబద్ధాలను చేసి నిజమే ఉరేసుకుంటుందేమో. బీఆర్ఎస్ హయంలోనే అత్యధికంగా కృష్ణా నీళ్ల వినియోగం జరిగింది. ప్రాజెక్ట్‌ల నిర్మాణాన్ని కేసీఆర్ పరుగులు పెట్టించారు. తెలంగాణకు బీఆర్ఎస్ మరణశాసనం రాసిందని చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. గత పదేళ్లు నీటి హక్కుల కోసం కేంద్రంపై కేసీఆర్ పోరాడారు. 2023లోనే 66:34 లేకుండానే అగ్రిమెంట్ చేశాం. కృష్ణా జలాల్లో 50:50 నీటి వాటాల కోసం కేంద్రానికి 28 లేఖలు రాశాం. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వల్లే నీటి సమస్యలు వచ్చాయి అని చెప్పుకొచ్చారు.
అంతకముందు కేటీఆర్ మాట్లాడుతూ..'నదీ జలాల మీద కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రోహానికి పాల్పడుతోంది. అధికార మదంతో విర్రవీగుతూ, బలుపు మాటలతో రేవంత్ రెడ్డి విర్రవీగుతున్నాడు. ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని ఉరితీయాలి. రేవంత్‌కి ఒక్క భాషలో తిట్లు వస్తే మాకు నాలుగైదు భాషల్లో తిట్టడానికి వచ్చు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప తెలంగాణకు ఏం కావాలో.. రేవంత్‌కు తెలియదు. రేవంత్ మాటలతో కేసీఆర్ స్థాయి తగ్గదు. కేసీఆర్ గురించి 'వినాశ కాలే విపరీత బుద్ధి' అన్నట్టుగా రెచ్చిపోయి మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ పార్టీని ఊరి వేయాలి?. అసలు ఈ ముఖ్యమంత్రి గారికి బేసిన్లు తెలియదు.. బేసిన్ అంతకంటే తెలియదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉంది అని అడిగే రేవంత్ రెడ్డి ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నాడు అంటూ సెటైర్లు వేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాము విసిరేందుకు ప్రయత్నం..

# పాతబస్తీలో కలకలం

(మొదటి పేజీ తరువాయి)



దీంతో పోలీసులు భయాందోళనకు గురై వెంటనే దూరం తప్పుకున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న ఆటో డ్రైవర్ పాముతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం, ప్రజల ప్రాణాలకు ముప్పుగా వ్యవహరించినందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు..

# ఎమ్మెల్సీ నవీన్‌రావుకు సిట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)





త్వరలో బీఆర్ఎస్ కీలక నేతలను సిట్ విచారించే అవకాశముంది.
కాగా, ఈ కేసులో ఒక పెన్ డ్రైవ్ కీలక ఆధారంగా మారగా.. ఈ పెన్ డ్రైవ్‌లో వందల సంఖ్యలో ఫోన్ నెంబర్లను సిట్ అధికారులు గుర్తించినట్టు సమాచారం మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు విధుల్లో ఉన్న సమయంలోనే ఈ పెన్ డ్రైవ్‌లో ఫోన్ టాపింగ్‌కు సంబంధించిన.. కీలక సమాచారం స్టోర్ చేసినట్లు అధికారులు గుర్తించారు.
ఈ పెన్ డ్రైవ్‌లో వందల సంఖ్యలో ఫోన్ నంబర్లు నమోదై ఉన్నట్లు తేలింది. వీటిలో రాజకీయ నేతలు, ప్రముఖ జర్నలిస్టులు, హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ప్రొఫైల్ వివరాలు కూడా ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించారు. దీంతో, మరిన్ని వివరాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నట్టు తెలిసింది.

# పెద్దతండా అభివృద్ధికి రూ.14 కోట్లు..

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పేదవారికి భద్రత కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.
కేసీఆర్ ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టిందని ఆరోపణలు చేశారు. తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో మెస్ చార్జీలతో పాటు కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా చేసుకుంటూ పోతున్నామని చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బొమ్మలు చూపించమని చెప్పుకొచ్చారు. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ నదీజలాల విషయంలో కాంగ్రెస్ ద్రోహాలు..

(మొదటి పేజీ తరువాయి)



నదీజలాలపై కాంగ్రెస్ దశాబ్దాలుగా చేస్తున్న ద్రోహాలకు కొన్ని వాస్తవాలు తెలంగాణ ప్రజల ముందు పెడుతున్నామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. 'నదీ జనాలుకాంగ్రెస్ ద్రోహాలు'అంశంపై తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... మనం చరిత్రలో ఎన్నో చూశాం. కానీ చెక్‌డ్యామ్‌లను పేల్చే ఇలాంటి చెత్త ప్రభుత్వం భారతదేశంలోని ఇంకెక్కడా కానీ ఉండదు. కరువు నేలల్లో సిరులు పండించి మరణ మృదంగాలు మోగిన చోట జీవకళ తెచ్చిన పరిపాలకుడు.. అవమానాలు భరించి ఆకలి బాధలు మాయం చేసిన మహానాయకుడు, తెలంగాణను అన్నపూర్ణగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అన్నారు.
తుబంధు కేసీఆర్ గురించి రేవంత్ అనరాని మాటలు అంటున్నాడు. కేసీఆర్‌ను తిడుతున్న వారిని ఎన్నిసార్లు ఉరితీయాలి. 420 హామీలిచ్చి ఎగవేసిన పార్టీని 420 సార్లు ఉరితీయాలన్నారు కేటీఆర్. సమైక్యవాదుల బూట్లు పాలిష్ చేసిన అల్పుడి చేతిలో తెలంగాణ ఉండటం బాధగా ఉంది. రేవంత్ రెడ్డికి బేసిన్లు, బేసిక్స్ తెలవదు. పదే పదే కేసీఆర్ చావును కోరుకునే రాబందు రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు.
ఎన్టీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ నేతలంతా కుక్కమూతి పిందలేనన్నారు కేటీఆర్. వట్టెం, సుంకిశాలకు నష్టం జరిగితే బాగు చేయలేని అసమర్థ నాయకుడు రేవంత్ రెడ్డి అని.. పేల్చివేతలు, కూల్చివేతలు, ఎగవేతలు తప్ప రాష్ట్రంలో ఏమీ జరుగడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు అధికార మదంతో విర్రవీగుతున్నారు.
దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో అడిగే వ్యక్తి ఇరిగేషన్‌పై మాట్లాడుతున్నాడు. వట్టెం పంప్ హౌస్ మునిగినా ఇప్పటివరకు సమీక్ష చేయలేదు. ఎస్ఎల్‌బీసీలో 8 మంది శవాలను బయటకు తీయలేదని పేర్కొన్నారు కేటీఆర్.

## హరీష్‌రావుపై కవిత హాట్ కామెంట్స్..

# అసెంబ్లీ వాకౌట్‌పై తీవ్ర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)



సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీష్ రావుదేనా? అని ప్రశ్నించారు కవిత. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక గుంపును తయారు చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ బయట సభలు పెట్టడం కంటే.. చట్ట సభల్లో మాట్లాడటం మంచిదని.. ఈ అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదని కవిత అభిప్రాయపడ్డారు. గుంటనక్క హరీష్ రావు వ్యవహారం.. తోక కుక్కను ఊపినట్లుగా ఉందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు కవిత. కృష్ణా పంపకాలల్లో హక్కులు తగ్గించి హరీష్ సంతకం ఎందుకు పెట్టాడో చెప్పి.. పీపీటీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు ధన దాహం కోసమే జూరాలా నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని ఆరోపించారు. హరీష్ రావు నిర్ణయాలతోనే సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు.
ఇదే సమయంలో అసెంబ్లీలో ప్రభుత్వ తీరుపైనా కవిత మండిపడ్డారు. అసెంబ్లీలో కేసీఆర్ తప్పులు చేశాడనే తప్ప.. కృష్ణా నది నీటి వాటాపై చర్చ పెట్టడం లేదన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారని విమర్శించారామె. కృష్ణా నీటిపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదని ప్రశ్నించారు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్నాటకతో పేచీ ఉంటే.. రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా ఎందుకు పరిష్కరించడం లేదన్నారు. కురచ స్వభావంతో గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తమ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కవిత మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర జాతీయ హోదా తొలగించాలని.. ఆల్మట్టి ఎత్తు తగ్గించాలనే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.4,500 కోట్లు తెచ్చా: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

(మొదటి పేజీ తరువాయి)



120కోట్లతో కుందనపల్లి వద్ద, రూ.80 కోట్లతో కన్నాల వద్ద ఆర్వోబీల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయ న్నారు. రామగుండంమణుగూరు రైల్వే లైన్‌కు రూ.4వేల కోట్ల అంచనాల డీపీఆర్‌కు ఆమోదం లభించిందన్నారు. యూరియా విషయంలో కేంద్రం దిగుమతులపై ఆధారపడుతుందని, యేటా 40లక్షల టన్నులు దిగుమతి చేసుకుంటున్నా విదేశాలతో సత్సంబంధాలు లేకపోవడం వల్ల సకాలంలో యూరియా అందడం లేదన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో టెక్నాలజీల లోపాలు, కేంద్ర కార్యాలయం నోయిడాలో ఉండడం వల్ల ఉత్పత్తి ప్రభావం పడు తుందన్నారు. కేంద్ర కార్యాలయాన్ని రామగుండం తరలించాలని కేం ద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, టెం డర్‌ను కూడా నిలిపివేశారన్నారు. దీనిపై త్వరలోనే ఉన్నతాధికారులను కలుస్తానని, జిల్లా యంత్రాంగం సమన్వయం చేయలేక పోతుందన్నారు ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో 800మెగావాట్ల మూడు యూనిట్లు అనుమతులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. అం తర్గాంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై రీఫిజిబులిటీ సర్వే జరిగిందని, త్వర లోనే నివేదిక ఇవ్వనున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల విష యంలో రాజకీయ నిర్ణయాలకు ప్రాధాన్యతనిస్తుందని, తెలంగాణకు రావా ల్సిన సెమికండక్టర్ పరిశ్రమను ఆంధ్రకు తరలించుకుపోయారన్నారు. లింగాపూర్ లెదర్ పార్కు ఏర్పాటు, రామగుండం సిటీని బీ గ్రేడ్‌గా మార్చేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. బాబర్ సలీంపాషా, గుమ్మడి కుమారస్వామి, పీ మల్లికార్జున్, కామ విజయ్, రాచకొండ కోటేశ్వర్లు, మండ రమేష్, శ్యాంసుందర్, మధు పాల్గొన్నారు.

# పాలమూరుకు న్యాయం బీజేపీతోనే సాధ్యం..

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. శాసనసభలో పాలమూరు, కృష్ణా జలాలపై మాట్లాడకుండా ఒకరిపై ఒకరు తిట్టుకోవడానికే సరిపోతుందంటూ అధికార, విపక్ష పార్టీలపై మండిపడ్డారు. అసెంబ్లీలో బీఆర్ఎస్.. కాంగ్రెస్‌ను తిట్టడం, కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ తిట్టడమే తప్పా.. చిత్తశుద్ధితో చర్చ జరగడం లేదన్నారు. వలసల జిల్లాగా ఉన్న పాలమూరుకు పదేళ్ల పాలనలో బీఆర్ఎస్, రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
పాలమూరు బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఏదో చేస్తాడని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రెండు పార్టీలు.. నష్టం చేస్తూనే ఉన్నాయన్నారు. ఈ రెండు పార్టీలకు విజన్ లేదని చెప్పారు. ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని లక్ష్యంతో బీజేపీ నదుల అనుసంధానం పేరిట దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం నువ్వెంత తిన్నవు, నేనెంత తినాలే అనే ధ్యాసలోనే ఉన్నారన్నారు.
శాసన సభలో ఓ మంత్రి పవర్ ప్రజంటేషన్ ఇస్తే ప్రతిపక్ష నేత మరో ప్రజంటేషన్ ఇస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మభ్య పెట్టడమే తప్ప కృష్ణా జలాల పంపిణీ, పాలమూరు విషయంలో నాటి బీఆర్ఎస్‌కు నేటి కాంగ్రెస్‌కు తేడా లేదని వివరించారు. ఈ రెండు పార్టీల సీఎంలు పాలమూరు ప్రజలను వంచించి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా 20 మంది ఎమ్మెల్యేలు లేకపోవడం విడ్డూరమని ఎంపీ రఘునందన్ పేర్కొన్నారు.

# పదేళ్లలో పేదోడికి గూడు ఇవ్వని దౌర్భాగ్య ప్రభుత్వం!





- బొమ్మలు చూపి మోసం చేసిన గత పాలకులకు గుణపాఠం తప్పదు
- ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు..
- ప్రతి అర్హుడికీ సొంతింటి కల నిజం చేస్తాం
- ఏదులాపురంలో రూ. 1.07 కోట్ల పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**ఖమ్మం బ్యూరో, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభుత్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేదవాడు తలదాచుకునే నీడ ఇవ్వకుండా పదేళ్లూ బొమ్మలు చూపి కాలక్షేపం చేశారు. కానీ మన ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు.

మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు

గత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీలతో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్లలోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమంలో సరికొత్త అధ్యాయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే, మన ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.

అభివృద్ధికి చిరునామా ఏదులాపురం

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించారని వారి కోరిక మేరకు మిగిలిపోయిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

ప్రజల దీవెనలే మా బలం

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జీఎస్టీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (కేజీపిఏ) ఏడో వార్షిక సమావేశం







**ఖమ్మం బ్యూరో, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** ఆదివారం ఖమ్మం నగరంలోని చెరుకూరి గార్డెన్స్ లో కేజీపీఏ ప్రెసిడెంట్ ఉల్లిబోయిన సైదులు అధ్యక్షతన అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 7వ వార్షిక సర్వసభ్య సమావేశం (7వ ఏజీఎం) & ఫ్యామిలీ గెట్ టుగెదర్ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 200 మంది సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

ఈ సమావేశానికి తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. హరినాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, ఖమ్మం జిల్లా అసోసియేషన్ రాష్ట్ర స్థాయి అసోసియేషన్ కంటే కూడా మరింత చురుకుగా, విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రశంసలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఉల్లిబోయిన సైదులు గారు ఏఐఎఫ్టిపి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం వహించడం జిల్లా అసోసియేషన్‌కు గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం మరియు వ్యాపారస్తుల మధ్య వారధిగా టాక్స్ ప్రొఫెషనల్స్ పాత్ర ఎంతో కీలకమని, అందుకే ప్రతి టాక్స్ ప్రాక్టీషనర్ చట్టాలపై నిరంతరం అవగాహన పెంచుకుంటూ, మార్పులు-చేర్పులపై అప్డేట్ అవుతూ ఉండాలంటే ఇటువంటి అసోసియేషన్ల అవసరం చాలా ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్తంభాద్రి హాస్పిటల్స్, ఖమ్మం ఆధ్వర్యంలో డా. కృష్ణ సుమంత్ డోగిపర్తి , డా. యస్మిత డోగిపర్తి గారుల పర్యవేక్షణలో కేజీపీఏ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే కేజీపీఏ డైరీ-2026 ను ముఖ్య అతిథి హరినాథ్ రెడ్డి , కేజీపీఏ క్యాలెండర్ ను ముఖ్య సలహాదారు సిహెచ్. కోటేశ్వరరావు ఆవిష్కరించారు. సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై, రోజువారి దినచర్యకు భిన్నంగా ఆటపాటలతో ఎంతో ఆనందంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం లో భాగంగా కేజీపీఏ తరపున సభ్యులందరికీ జ్యూట్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీటీపీఏ నుండి సెక్రటరీ బైరా రమేష్, ట్రెజరర్ సాదు రామారావు, జాయింట్ సెక్రటరీలు శ్రీనివాస్, రమేష్, ఈసీ మెంబర్లు మహేందర్ రెడ్డి, మురళీకృష్ణ, ఎజాజ్, జిల్లా ఇంచార్జ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీపీఏ జిల్లా అసోసియేషన్ నుండి గౌరవ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ రావు, జనరల్ సెక్రటరీ పవన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, ఈసీ మెంబర్లు వాసు, ఈశ్వరయ్య, రామకృష్ణ, ఉపేందర్, కాజా, సురేష్, డైరీ ఇంచార్జ్ మోయిన్ మరియు మాజీ కార్యవర్గ సభ్యులు, ఇతర ముఖ్య సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా అధ్యక్షులు సైదులు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఖమ్మం జర్నలిస్టుల ఐక్యతకు మరింత బలం

- టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్- 2843) నగర కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- యూనియన్ కార్యాచరణపై విస్తృత చర్చ
- ఏకగ్రీవంగా కొత్త బాధ్యతల ఎంపిక



**ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టిడబ్ల్యూజేఎఫ్) - 2843 ఖమ్మం నగర కమిటీ సమావేశం, జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో, స్థానిక బైపాస్ రోడ్ కార్యాలయం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో యూనియన్ కార్యాచరణ, సభ్యుల సమస్యలు, జర్నలిస్టుల హక్కులు, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

పలు కమిటీలకు ఏకగ్రీవ ఎన్నిక

సమావేశానంతరం వివిధ విభాగాలకు సంబంధించిన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వీడియో గ్రాఫర్ అధ్యక్షులుగా అమరబోయిన ఉపేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులుగా గంటెల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షునిగా వెంకట్, ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా ఆంతోటి శ్రీనివాస్ ను సభ్యులు ఎన్నుకున్నారు.

త్వరలో పూర్తిస్థాయి కమిటీల ప్రకటన

త్వరలోనే అన్ని విభాగాలకు సంబంధించిన పూర్తిస్థాయి కమిటీలను ప్రకటించనున్నట్లు యూనియన్ నాయకత్వం వెల్లడించింది. కొత్త కమిటీలతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరింత దూకుడుగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

కొత్త నాయకత్వానికి శుభాకాంక్షలు

బాధ్యతలు స్వీకరించిన నాయకులకు సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ , టిబిజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష్ణ, వంగ పుంగమ గౌడ్, కొండల్, వెలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, గౌరవరపు జగదీష్, దుంపటి

# చక్రిపురం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం




**కుషాయిగూడ, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు) :** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్లో చక్రిపురం అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ ఆఫీస్‌లో సోలిస్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు, దంత పరీక్షలు మరియు జనరల్ హెల్త్ చెకప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గడ్డల పాండు ముదిరాజ్, సెక్రటరీ సోమసాని అశోక్‌తో పాటు గౌరవ అధ్యక్షులు, సలహాదారులు, కమిటీ సభ్యులు మరియు కాలనీ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరం ద్వారా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో లాభం పొందారు.

# వెనిజులాపై అమెరికా దురాక్రమణను వెంటనే నిలిపివేయాలి : సీఐటీయూ




**కీసర, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** వెనిజులాపై అమెరికా చేస్తున్న దురాక్రమణను తీవ్రంగా ఖండిస్తూ సీఐటీయూ కీసర మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు కీసరలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గృహకల్ప కాలనీ నుంచి 2బిహెచ్‌కే ఫేజ్ 2 వరకు ఈ ర్యాలీ కొనసాగిందని సీఐటీయూ కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం వెనిజులాపై సాగిస్తున్న దురాక్రమణ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత కొన్ని వారాలుగా వెనిజులా చుట్టూ అమెరికా తన సైనిక, నావికా దళాలను మోహరించి బలవంతంగా అక్కడి ప్రభుత్వాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు.2025 డిసెంబర్ మొదటి వారంలో అమెరికా ప్రకటించిన జాతీయ భద్రతా వ్యూహం ద్వారా ఈ దురాక్రమణ ధోరణి స్పష్టంగా బయటపడిందన్నారు. పశ్చిమార్ధగోళంలో అమెరికా సైన్యాన్ని మోహరించి మొత్తం ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ట్రంప్ జేమ్స్ మన్రో సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారని విమర్శించారు.కరేబియన్ జలాల్లో మోహరించిన అమెరికా సైన్యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, వెనిజులాపై జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లాటిన్ అమెరికాను శాంతి జోన్‌గా ప్రకటించాలని, సార్వభౌమ దేశాల అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోకూడదని హెచ్చరించారు.అలాగే వెనిజులా అధ్యక్షుడు ముదురో భార్యను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ముదురో దంపతులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (యుఎన్ఎస్సి) తీర్మానం ప్రవేశపెట్టాలని, అమెరికాపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెంచాలని సీఐటీయూ పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కీసర మండల నాయకులు చింతకింది అశోక్, ఎస్. ప్రభాకర్, కుమార్, రాజేష్, భాస్కర్, అనురాధ, స్వరూప, లక్ష్మి, సంపావతి, పవిత్ర, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాద దాడులను ఖండిస్తూ సీపీఎం ర్యాలీ



**ఏ ఎస్ రావు నగర్, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా సామ్రాజ్యవాదం వెనిజులాపై అక్రమంగా దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని ఆయన సతీమణితో సహా బలవంతంగా బంధించి తీసుకుపోయిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం కమలానగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు.కమలానగర్ పార్టీ కార్యాలయం నుంచి కమలానగర్ మెయిన్ రోడ్ వరకు నినాదాలతో ఊరేగింపుగా వెళ్లిన సీపీఎం నాయకులు, అనంతరం అమెరికా సామ్రాజ్యవాద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ నాయకులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి దిష్టిబొమ్మను తగులబెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు అమెరికా సామ్రాజ్యవాదం అనేక దేశాలపై దాడులు చేసి తన దుర్మార్గమైన విధానాలను అమలు చేస్తోందన్నారు. తప్పుడు ఆరోపణలతో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను హతమార్చడం, ఇరాన్‌పై దాడి చేసి పరాభవం పాలవడం ఇందుకు ఉదాహరణలని పేర్కొన్నారు.వెనిజులాలో అపారమైన చమురు నిల్వలు, ఖనిజ సంపద ఉన్న కారణంగానే ఆ దేశాన్ని ఆక్రమించి తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలనే కుట్రలో భాగంగా అధ్యక్షుడు మధురోను బంధించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సీపీఎం ఖండిస్తోందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు ఈ చర్యను వ్యతిరేకిస్తున్నప్పటికీ, భారత ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఇది దేశ స్వతంత్ర విదేశాంగ విధానానికి విరుద్ధమని పేర్కొన్నారు.వెంటనే భారత ప్రభుత్వం జోక్యం చేసుకుని, సామ్రాజ్యవాద దురాక్రమణలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏకే దుర్గాచార్యులు, పి.బి.చారి, మల్లేష్, శివన్నారాయణ, సీఐటీయూ నాయకులు ఉన్ని కృష్ణన్, యువజన నాయకులు శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# విధి నిర్వహణలో మానవత్వం..

- దారి తప్పిన వయోవృద్ధుడికి ఆపద్బాంధవుడిగా మారిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్
- 75 ఏళ్ల వయోవృద్ధుడికి అప్పనహస్తం తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి





**ఖమ్మం బ్యూరో, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** విధి నిర్వహణలో ఉన్నా మానవత్వాన్ని మరువని వ్యక్తిగా జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో దారి తప్పి రెండు మూడు రోజులుగా తిరుగుతున్న సుమారు 75 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుడిని గమనించి, అతడికి తక్షణ వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.

టీ కొట్టు మహిళ సమాచారం... వెంటనే స్పందన

వైరా వెళ్తున్న సమయంలో అక్కడి కిరాణా షాపు నిర్వాహకులు దారి తప్పి తిరుగుతున్న వయోవృద్ధుడి పరిస్థితిని డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమాచారం అందగానే ఆలస్యం చేయకుండా వయోవృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఆ వయోవృద్ధుడు కనీసం మాట్లాడలేని స్థితిలో, తీవ్ర నీరసంతో ఉన్నట్లు గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పరిస్థితి విషమంగా ఉందని అర్థం చేసుకుని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.

108 సిబ్బంది అనూహ్య స్పందన

సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతి వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ వచ్చేలోపు, అలాగే అంబులెన్స్‌లో కూడా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించడం విశేషం.

గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలింపు

వయోవృద్ధుడిని తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గారికి ఫోన్ ద్వారా పూర్తి ఆరోగ్య వివరాలు తెలియజేశారు.

సూపరింటెండెంట్ అలర్ట్... మెరుగైన వైద్యం

డాక్టర్ నరేందర్ గారు వెంటనే స్పందించి ఆస్పత్రి సిబ్బందిని అలర్ట్ చేశారు. వారి టీమ్ డాక్టర్లతో సమన్వయం చేసుకుని వయోవృద్ధుడికి తక్షణం మెరుగైన వైద్యం అందించారు.

ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

పోలీస్ శాఖకు సమాచారం... వివరాల సేకరణ

వయోవృద్ధుడు ఎక్కడి నుంచి వచ్చాడు, కుటుంబ సభ్యులు ఎవరు అనే విషయాలపై తెలుసుకునేందుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సమాచారం ఇచ్చి, ఆస్పత్రి సిబ్బందితో కలిసి వివరాలు సేకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

ప్రజల ప్రశంసలు

గతంలో కూడా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాని , ఆయా సందర్భాల్లో అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న వారికి గాని , తన వంతుగా సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించేవారు... ఇలా విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ చర్యపై ప్రజలు, వైద్య వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. "ఇలాంటి అధికారులే సమాజానికి ఆదర్శం" అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# మున్నూరు కాపులు ఐక్యతతో కలిసికట్టుగా ముందుకుసాగాలి పుట్ట పురుషోత్తం రావు

**నేరేడుమెంట్, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** మున్నూరు కాపులు ఐక్యతతో ఉండి కలిసికట్టుగా పనిచేస్తేనే సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు సర్దార్ పుట్ట పురుషోత్తం రావు అన్నారు. నేరేడుమెట్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘ బలోపేతానికి ప్రతి సభ్యుడు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఐక్యతతో ముందుకు సాగితేనే సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మున్నూరు కాపు సంఘం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ పాల్గొని సంఘం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. సంఘ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. గౌరవ అధ్యక్షులు, మాజీ ములుగు జడ్పిటిసి సింగం సత్తయ్య పటేల్ మాట్లాడుతూ, సంఘ అభివృద్ధికి ఐక్యతే ప్రధానమని అన్నారు. యువత సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రచార కార్యదర్శి సింగం రాజు పటేల్, సింగం నరసింహ పటేల్, తోట అంజయ్య, అప్పల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శి కోల నాగేష్, వెంకటేష్, తోట రాములు పటేల్, కనకరాజు పటేల్, శ్రీపాల్ పటేల్, బాలయ్య పటేల్, శ్రీకాంత్ పటేల్, కనకయ్య పటేల్, సురేష్ పటేల్, పండు పటేల్, సుధాకర్ పటేల్, మురళి పటేల్, ఉపేందర్ పటేల్, కరుణాకర్ పటేల్, సిదయ్య పటేల్, స్వామి పటేల్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





# వెంకట్‌రెడ్డినగర్ ప్రాంత వాసులకు ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం

- బస్టాపుల్లో ప్రయాణీకుల కోసం బెంచీలు, టైమింగ్ బోర్డుల ఏర్పాటు ప్రారంభించిన పరమేశ్వర్‌రెడ్డి

**రామంతాపూర్, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం, రామంతాపూర్,
వెంకట్‌రెడ్డినగర్, శ్రీనగర్‌కాలనీ పరిసర ప్రాంత వాసుల కోసం ఆర్టీసీ బస్సు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చొరవతో ఈ ప్రాంత ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ తమ అమ్మమ్మ బిల్లకంటి ఆండాలు జ్ఞాపకార్థంగా రాంరెడ్డినగర్, శ్రీనగర్‌కాలనీ, కామాక్షిపురం, సత్యనగర్, సాయికృష్ణనగర్ తదితరంగా మొత్తం 15 ప్రాంతాల్లోని బస్టాపుల వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు, కుర్చీలను ఏర్పాటు చేయించారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులు వచ్చే-వెళ్లే సమయాలను తెలియజేసే టైమింగ్ బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. ఆదివారం శ్రీనగర్‌కాలనీ బస్టాప్‌లో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు, కుర్చీలు మరియు బస్సు టైమింగ్ బోర్డులను మందుముల పరమేశ్వర్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సౌకర్యాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు గరిక సుధాకర్, జలీల్ పాషా, ఉపేందర్ రెడ్డి, బుల్లెట్ అశోక్, సందీప్ కుమార్, భాస్కర్, శాగ శ్రీధర్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యా రాణి తదితర నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో బిఆర్ఎస్ నాయకురాలు శేరి మణెమ్మ సేవా కార్యక్రమం



- సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను పెంపొందిస్తాయి : కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి

**కుషాయిగూడ, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారురాలు శేరి మణెమ్మ ఆధ్వర్యంలో ఆదివారం రోజు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని పేదలు, నిరుపేదలు, అవసరమైన వారికి దుప్పట్లు పంపిణీ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజల సంక్షేమానికి దోహదపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయనతో పాటు ఎస్సై వెంకన్న, జవహర్ నగర్ ఎస్సై మౌనిక కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరి మణెమ్మ మాట్లాడుతూ, పేదల సంక్షేమం, ప్రజల సేవే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర

తెలంగాణ ఉద్యమ కాలంలో శేరి మణెమ్మ కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాల్లో ముందుండి పోరాటం చేశారు. ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఉద్యమకారులకు అవసరమైన సహకారం అందిస్తూ ఉద్యమానికి అండగా నిలిచారు. రాష్ట్ర సాధన అనంతరం కూడా ప్రజా సేవే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందుల లక్ష్మీనారాయణ, పాకాల రాజన్న, యక్కయ్య, ఎస్.ఏ. రహీం, గడ్డం శ్రీనివాస్, రమేష్, నర్సింహా, వెంకట రావు, శ్రీనివాస్, పడాల ఆనంద్, స్వామి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.



# పెద్ద చెరువుకట్టపై శుభ్రత పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



- సొంత ఖర్చులతో చెత్త, పిచ్చి మొక్కల తొలగింపు – వాకర్లకు ఉపశమనం

**నాచారం, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లో హెచ్‌ఎంటి నగర్ పరిధిలోని పెద్ద చెరువు, ఇంద్రానగర్ వైపు చెరువు కట్టపై పిచ్చి మొక్కలు, అనవసరమైన చెట్లు గుంపులు గుంపులుగా మొలవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో నిత్యం వాకింగ్‌కు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా చెరువు కట్టపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు పనిచేయకపోవడంతో భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ విషయాన్ని స్థానికులు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సంబంధిత అధికారులకు పలుమార్లు చెరువు కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్త కుప్పలు, మట్టి కుప్పలను తొలగించి వాకర్లకు అనుకూలంగా మార్గాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అయితే అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో సమస్య యథాతథంగా కొనసాగింది. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తన సొంత ఖర్చులతోనే ఆదివారం రోజు చెరువు కట్టపై పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలు, పిచ్చి మొక్కలను తొలగించే శుభ్రత కార్యక్రమాన్ని స్వయంగా చేపట్టారు. ఈ చర్యతో వాకింగ్‌కు వచ్చే స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే చెరువు కట్టపై ఉన్న వీధి దీపాలను మరమ్మతులు చేసి తిరిగి వెలిగేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

పాల్గొన్నవారు ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చంద్రశేఖర్, అజీమ్, భాను ఆంటీ, జాకీర్, అలీమ్, షానవాజ్ జహీర్, ఫారూఖ్, అంజి యాదవ్, అంజద్, అహ్మద్, అలీమ్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## హరి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన అనిల్ కుమార్



**మల్లాపూర్, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవానీ నగర్ కాలనీ నివాసి హరి కుటుంబానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అండగా నిలిచారు.మల్లాపూర్ కాంగ్రెస్ కార్యకర్తల సమాచారం తో ఆదివారం హరి కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించిన నెమలి అనిల్ కుమార్, రూ.10,000/ ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు హరి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ అక్బర్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు కోయలకొండ రాజేష్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలి




తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ

**ఖమ్మం బ్యూరో, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తల్లాడ పోలీసుల ఆధ్వర్యంలో తల్లాడలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో జనవరి 1 నుంచి 31 వరకు ప్రభుత్వం రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ వాడకం, త్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదాలకు కారణాలని హెచ్చరిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్, సిగ్నల్స్, వేగ పరిమితి, సరైన డాక్యుమెంట్లు తప్పనిసరి అని, ప్రతి పౌరుడు నియమాలు పాటించడమే కాకుండా, రోడ్డుపై ఇతరుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.







# అభివృద్ధే శ్వాసగా పనిచేయండి

◆ **సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె నారాయణ**

**ఖమ్మం బ్యూరో, జనవరి 04(తెలంగాణ ముచ్చట్లు):** అభివృద్ధే శ్వాసగా పనిచేస్తే..ప్రజలే తరతరాలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె నారాయణ పేర్కొన్నారు. ఆదివారం చింతకాని మండలం నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ అభినందన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో నారాయణ మాట్లాడుతూ నేతాజీ చిన్నతనం నుంచి సామాజిక అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తి అని జర్నలిస్టుగా ఈ గ్రామ సమస్యలు తనకు తెలుసునని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తాడని అన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని రాజకీయలకతీతంగా అభివృద్ధి చేసి ప్రజలతో మమేకం అవ్వాలని నూతన పాలకమండలికి సూచించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నేతాజీ నేరడ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాడని పేర్కొన్నారు. అంతకుముందు నేతాజీయువజన సంఘం ఆధ్వర్యంలో 50కేజీల కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు, నూతన సర్పంచ్లు నేతాజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఏవూరి రవీంద్రబాబు, రామాంజనేయులు, కూచివుడి రవి, పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, సీనియర్ నాయకులు దూసరి శ్రీరాములు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు తేలు కుంట్ల శ్రీనివాసరావు, నూతన సర్పంచ్ లు , సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సైన్స్ కీలకం

డా. జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి,జనవరి4(తెలంగాణ ముచ్చట్లు):** భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే సైన్స్ ఒక్కటే ప్రధాన ఆధారమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని ఎం.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామన్ ఐఐటి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ప్రాచీన కాలంలో నదుల పక్కనే నాగరికత ప్రారంభమైందని,నదీ తీర ప్రాంతాల్లో వ్యవసాయం చేస్తూ మనిషి నాగరికత వైపు అడుగులు వేశాడని చెప్పారు. నిప్పును కనుగొని వంట చేసుకోవడం నుంచి ఇనుము ద్వారా ఆయుధాల తయారీ వరకు మానవ అభివృద్ధి కొనసాగిందని, నేటి ఆధునిక లగ్జరీ జీవనశైలి మొత్తం సైన్స్ ఫలితమేనని పేర్కొన్నారు. ఆదిమానవుని నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు జరిగిన అభివృద్ధి అంతా శాస్త్ర విజ్ఞానమేనని తెలిపారు.విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని, విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఆకాశమే హద్దుగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పుట్టిన నేలకు సేవ చేయాలన్న భావన విద్యార్థుల్లో పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు ముందుగా తల్లిదండ్రులను, ఆ తర్వాత గురువులను గౌరవించాలని, తల్లిదండ్రులు పిల్లలకు పురాణాలు,సంస్కృతి గ్రంథాలు ఎక్కువగా చదివించాలని సూచించారు.భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సైన్స్ విద్య మరింత బలపడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,వనపర్తి జిల్లా కళా మండలి అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్,ప్రజా వైద్యులు మురళీధర్,మాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, నాగరాజు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం వినోద్,సీనియర్ నాయకులు జానంపేట నాగరాజు, కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయాల సాధనే నిజమైన ఘన నివాళి

◆ **అంబేద్కర్–పూలే మార్గంలో ముందుకు సాగాలి : డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్**

**కీసర, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** నవ భారత రాజ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.ఆదివారం రోజు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ 4 అర్జికే కాలనీలో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 200వ జ్ఞాన మాల కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ,చైతన్యం, సమానత్వం, హక్కుల పరిరక్షణే అంబేద్కర్ చూపిన ప్రధాన మార్గాలు అని అన్నారు. ఈ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన అంబేద్కర్ జయంతి జరుపుకున్నట్టవుతుందని తెలిపారు.అనంతరం మాజీ చైర్మన్ ప్రణీత్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,
డాక్టర్ అంబేద్కర్‌తో పాటు జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోయే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, సామాజిక న్యాయం కోసం అందరం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు గోగుల సరిత, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు, కీసర గుట్ట ట్రస్టు బోర్డు సభ్యులు ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు నాను నాయక్, మంగళపురి వెంకటేష్, భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పాండాల యాదగిరి గౌడ్, సంజీవరెడ్డి, జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం పాల్గొన్నారు.అలాగే అర్జికే మాల సంఘం అధ్యక్షుడు యాటా రాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయి బాబా, పెద్దలు అబ్బులు, రాజేంద్ర ప్రసాద్, రూపచంద్రమౌళి, కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్ర గణేష్, అర్జికే కాలనీ కమిటీ అధ్యక్షుడు రాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ రాజు, మాల సంఘం సభ్యులు, కాలనీ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మంత్రి పొంగులేటికి శుభాకాంక్షల వెల్లువ

**ఖమ్మం బ్యూరో, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పాలేరు నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఆదివారం హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రికి ఐడీవోసీలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ సాదర స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడంతో హెలిపాడ్ పరిసరాలు సందడిగా మారాయి.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# సిపిఐ ఆవిర్భావ ముగింపు సభ చరిత్రలో నిలిచిపోతుంది






- సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు, సింగు నరసింహారావు.
- జనవరి 18న ఖమ్మంలో జరుగు ఆవిర్భావ బహిరంగ సభను విజయవంతం చేయండి.

**ఖమ్మం బ్యూరో, జనవరి 04(తెలంగాణ ముచ్చట్లు):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న ఆవిర్భావ ముగింపు సభ చరిత్రలో నిలిచిపోతుందని సిపిఐ జిల్లా నాయకులు తెలిపారు. ఈ సభను సిపిఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కనివిని ఎరగని రీతిలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా నాయకులు సింగు నరసింహారావు, జిల్లా సమితి సభ్యులు దంతాల బాలరాజు, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ పేర్కొన్నారు. గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, జూపెడ, బచ్చోడు, బీరోలు, తాళ్లచెరువు, తిమ్మకపేట, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలలో ప్రచార జాత నిర్వహించారు. ప్రచార జాతలో పాల్గొన్న కళాకారులు ఆటపాటలతో ప్రజలను అలరింపజేస్తూ సభ ప్రాముఖ్యతను వివరించారు.జనవరి 18న ఖమ్మంలో జరిగే ముగింపు సభకు దేశ, విదేశాల నుంచి మేధావులు, సోషలిస్ట్ దేశాల ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల కమ్యూనిస్టు మేధావులు హాజరవుతారని తెలిపారు. ప్రపంచ దేశాల్లో నెలకొన్న పరిస్థితులు, భారతదేశంలో పాలిస్తున్న మతతత్వ బీజేపీ విధానాలను ఈ సభలో ఎండగడతారని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర నాయకురాలు సీతామహాలక్ష్మి, మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, కాకరవాయిగ్రామ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జిల్లా వెంకన్న, ఏఐటియుసి గ్రామ కార్యదర్శి భూక్య శ్రవణ్, రైతు సంఘం నాయకులు బండారు పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిల్లల మహేష్ బాబు, అబ్బు రాములు వెంకన్న, వీరబోయిన మధు, నల్లగట్టు సామేలు, నల్లగట్టు రవి, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్య విజయ్, భూక్య వినయ్,భూక్యా వినోద్, భూక్య నరేష్,తవడబోయిన సైదులు,కొలిశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**చిల్కానగర్, జనవరి 04 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డ ప్రాంతంలో సుమారు 95 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ స్థానిక బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షించారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్ ఆలస్యంగా చేపడుతున్నాడని బస్తీ వాసులు చేసిన విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బస్తీ పర్యటన నిర్వహించి, నిర్మాణ స్థలం నుండే కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, బస్తీ వాసులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.సంక్రాంతి పండుగ లోపు నూతన రోడ్లపై ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసుకునే విధంగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. అలాగే జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్‌కు కూడా కాంట్రాక్టర్ ద్వారా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని కోరారు.
అదేవిధంగా బీరప్ప గడ్డ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న వీధుల్లో చేపడుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులపై కూడా కాంట్రాక్టర్‌తో మాట్లాడి, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. డ్రైనేజీ అనంతరం సీసీ రోడ్డు పనులు కూడా వెంటనే చేపట్టి పూర్తి చేస్తానని, తద్వారా బస్తీ వాసులు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకునేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీరప్ప గడ్డ బస్తీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగ్గులు భారతీయ సంస్కృతి ప్రతీకలు





- డా. జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**వనపర్తి,జనవరి4(తెలంగాణ ముచ్చట్లు):** భారతీయ సంస్కృతిలో ముగ్గుల సంప్రదాయం అత్యంత పురాతనమైనదని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని వెంగళరావు కాలనీలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ జిల్లా ఇన్‌చార్జ్ భాస్కర్, కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా డా. చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ముగ్గులు కేవలం ఇంటి అలంకరణకే పరిమితం కాదని, వాటి వెనుక ఆధ్యాత్మిక, ఆరోగ్య, సామాజిక కారణాలు దాగి ఉన్నాయని తెలిపారు. ముగ్గులు దుష్టశక్తులను నివారించి, లక్ష్మీదేవిని ఆహ్వానిస్తాయని, పశుపక్ష్యాదులకు ఆహారాన్ని అందించే సంప్రదాయ భావనతో పాటు మెదడు చురుకుదనాన్ని పెంపొందిస్తాయని అన్నారు. పట్టణీకరణ పెరుగుతున్నా వనపర్తిలో మహిళలు సంప్రదాయాలను గౌరవిస్తూ ముగ్గులు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ముగ్గుల పోటీల్లో మొత్తం 84 మంది పాల్గొనగా, మానసకు మొదటి బహుమతి, శివమ్మకు రెండో బహుమతి, శ్రీలక్ష్మికి మూడో బహుమతి లభించాయి. విజేతలకు నగదు బహుమతులు, షీల్డ్‌లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, రాష్ట్ర మహిళా నాయకురాలు ధనలక్ష్మి, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం వినోద్, పలుస శంకర్ గౌడ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు జానంపేట నాగరాజు, కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న డాక్టర్ కందుల సుధాకర్ కు విశిష్టకవి పురస్కారం





**ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 4(తెలంగాణ ముచ్చట్లు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా వారు అమరావతిలో నిర్వహించిన టువంటి మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్య అతిథిగా మార్షెల్స్ దేశ ప్రధాని గోకుల్ ముకుంద్ హాజరయ్యారు. ప్రముఖ కవి నటుడు సేవా రత్న అవార్డు గ్రహీత కందుల సుధాకర్ ఖమ్మం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి కవి సమ్మేళనంలో "అంపశయ్యపై ఆబల "అనే కవిత శీర్షికకు గాను ఆయనకు విశిష్టకవి పుష్కారంతో పాటు ఆయనను బంగారు పతకము మరియు ప్రశంసా పత్రం సాధించారు. ఇందుకుగాను ఆయన ఖమ్మం జిల్లా ప్రజలకు మూడవ తెలుగు మహాసభల శుభాకాంక్షలు తెలియజేశారు ఇరు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ఎప్పుడు వెలుగుతూ ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## పీచర రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో రాజారం జట్టు విజయం



**వేలేరు, 04 జనవరి 2026 (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం పీచర గ్రామంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల ఫైనల్స్‌ను ఆర్గనైజర్స్ బండ్ల రాకేష్, ఏడపెల్లి నవీన్, జల్తారి సుమన్, మేడబోయిన హరీష్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఫైనల్స్‌కు చేరిన పీచర మరియు రాజారం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను పీచర గ్రామ సర్పంచ్ మరిజె అనిత నర్సింహారావు టాస్ వేసి ప్రారంభించారు.
ఆదివారం జరిగిన ఈ పోటీలో పీచర జట్టు పది ఓవర్లలో 89 పరుగులు చేయగా, రాజారం జట్టు తొమ్మిది ఓవర్లలో 90 పరుగులు చేసి ఉత్కంఠభరితంగా విజయం సాధించింది. మొదటి బహుమతి ప్రధాత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సహకారంతో రాజారం జట్టు విజేతగా నిలిచి ట్రోఫీతో పాటు రూ.30,116 నగదు బహుమతిని రఘునాయకుల శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా అందుకుంది.
రెండవ బహుమతిని పీచర జట్టు గెలుచుకొని ట్రోఫీతో పాటు రూ.15,000 నగదును దేవరాజుల జంపయ్య చేతుల మీదుగా స్వీకరించింది. మూడవ బహుమతిని వేలేరు జట్టు సాధించగా, కొయ్యడ మహేందర్ చేతుల మీదుగా ట్రోఫీతో పాటు రూ.10,000 నగదు బహుమతి అందజేశారు.
ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు క్రికెట్ కిట్ మరియు తాగునీరు అందించిన రఘునాయకుల శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రమోద్ రెడ్డిలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టోర్నమెంట్ నిర్వహణలో సహకరించిన వేలేరు ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఫిర్యాదుల పెట్టెలో వచ్చిన తొలి సమస్యకు పరిష్కారం –కమ్మరిపేట బైపాస్ రోడ్డు మరమ్మతులు పూర్తి



**వేలేరు, 04 జనవరి 2026 (తెలంగాణ ముచ్చట్లు):**వేలేరు మండలం కమ్మరిపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో నమోదైన తొలి సమస్యకు తక్షణమే పరిష్కారం లభించింది. కమ్మరిపేట పాలకేంద్రం బైపాస్ రోడ్డునుంచి వేలేరు వైపు వెళ్లే బైపాస్ రోడ్డు వాహనదారులకు ఇబ్బందికరంగా మారడంతో, గ్రామ సర్పంచ్ జోడుముంతల కిరణ్ నాయకత్వంలో మొరం పోయించి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూర్యనారాయణ, వార్డు సభ్యులు మరియు గ్రామ కార్యదర్శి సౌజన్య పాల్గొని సమస్యను పరిష్కరించారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించిన గ్రామపంచాయతీ పాలకవర్గంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ కడియం కావ్య

**స్టేషన్ ఘనపూర్, జనవరి04(తెలంగాణ ముచ్చట్లు):** రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పరామర్శించారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మోడల్ కాలనీలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గట్టు రాకేష్ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం జఫర్గడ్ మండలం పరిధిలోని ఉప్పుగల్ గ్రామంకు వెళ్లిన ఎంపీ, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రొయ్యల అనిల్, చిల్లర బాలకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎంపీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అమెరికా సాయుధ దాడిని ఖండించిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్

**హైద్రాబాద్,జనవరి04(తెలంగాణ ముచ్చట్లు):** వెనెజులపై అమెరికా చేపట్టిన సాయుధ దురాక్రమణను ఖండిస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం.హన్మేష్, రాష్ట్ర కార్యదర్శి యట్ సభ్యుడు గడ్డం సదానందం, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప, టీయూసీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రవీణ్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.ఎస్. ప్రదీప్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి అనిల్ మాట్లాడారు. వక్తలు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం వెనెజులపై సాయుధ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ఏడాది కాలంగా బెదిరింపులు కొనసాగిస్తూ అర్ధరాత్రి సమయంలో వెనెజులాలోని సైనిక స్థావరాలు, నివాస ప్రాంతాలపై దాడులు చేసి ప్రజల ప్రాణాలను హరించడాన్ని దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. వెనెజులా అధ్యక్షుడు నికోలాస్ మధురోను, ఆయన సహచరిని కిడ్నాప్ చేసి న్యూయార్క్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. అమెరికా గతంలో కూడా ఇరాక్, అఫ్ఘానిస్తాన్, లిబియా, పాలస్తీనా వంటి దేశాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించిందని వక్తలు గుర్తు చేశారు. వెనెజులా డ్రగ్స్ సరఫరా చేస్తుందంటూ తప్పుడు ఆరోపణలు చేసి కేసులు నమోదు చేయడం, దాడులు చేయడం వెనుక అక్కడి ముడి చమురు, సహజ వాయువు, ఖనిజ సంపద, బంగారు నిల్వలను స్వాధీనం చేసుకునే కుట్ర ఉందని ఆరోపించారు.అమెరికా కిడ్నాప్ చేసిన నికోలాస్ మధురోను, ఆయన సహచరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తక్షణమే స్పందించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ నాయకులు వరలక్ష్మి, విజయలక్ష్మి, పుష్ప, శ్యామల, నాగలక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు రవికుమార్, కృష్ణ, బాబు, భాస్కర్, అంజి పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ప్రతి నెల మొదటి ఆదివారం పూలమాల వేయండి





- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్

**హైదరాబాద్,జనవరి04(తెలంగాణ ముచ్చట్లు):** అంబేద్కర్ విగ్రహాలకు ప్రతి ఆదివారం పూలమాల వేసే కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. ప్రతి నెల తొలి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా, ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలిటెక్నిక్ లెక్చరర్ అసోసియేషన్ నాయకుడు దేవరపాగ శ్రీరాములు, ఓయూ జేఏసీ నాయకుడు వలిగొండ నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు నిత్యం స్మరించుకోవడం సమాజానికి అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో కొనసాగాలని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదువుకుని, రిజర్వేషన్ల ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు పొందిన వారు సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. ప్రతి ఆదివారం అంబేద్కర్‌ను స్మరించుకుంటూ, ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ పిడమర్తి రవి ఆదేశాలతో శ్రీకారం చుట్టామని, రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవుల కిషన్, మాల జన సమితి రాష్ట్ర నాయకుడు మద్దెల రాజు, ఓయూ నాయకులు రమేష్, శంకర్, ఎండి ఆషాం పాల్గొన్నారు.

# తాటికాయల గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలి



- కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు రైతు నమోదు తప్పనిసరి
- 8వ వార్డు సభ్యులు పట్ల రమేష్

**ధర్మసాగర్,జనవరి04(తెలంగాణ ముచ్చట్లు):** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు నమోదు ప్రక్రియను గ్రామ రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తాటికాయల గ్రామం 8వ వార్డు సభ్యుడు పట్ల రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, రైతు నమోదు ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య లభిస్తుందని, ఇది కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు అత్యంత కీలకమని తెలిపారు.

రాయగూడెం రైతువేదికలో సోమవారం నిర్వహించనున్న ఈ నమోదు ప్రక్రియలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అందుబాటులో ఉంటారని, రైతులు అవసరమైన వివరాల కోసం వారిని నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ నమోదు ద్వారా ఫార్మర్ ఐడి అందుతుందని, దీని ఆధారంగా పీఎం-కిసాన్ నగదు బదిలీ, పంట బీమా తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. నమోదుకు హాజరయ్యే రైతులు ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్ తీసుకుని రావాలని తెలిపారు. ఇప్పటికే రైతు నమోదు పూర్తిచేసుకుని ఫార్మర్ ఐడి పొందిన రైతులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గ్రామంలోని అన్నదాతలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలని తాటికాయల గ్రామ 8వ వార్డు సభ్యుడు పట్ల రమేష్ కోరారు.

# సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దయ్యాల దాసు



**వనపర్తి,జనవరి4(తెలంగాణ ముచ్చట్లు):** అల్లంపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే,ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్‌ను కార్మిక విభాగ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దయ్యాల దాసు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం,కార్మిక వర్గ సమస్యలు, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా కార్మికుల హక్కుల పరిరక్షణ,పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు.రాష్ట్రంలో కార్మిక విభాగాన్ని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంపత్ కుమార్ పలు సూచనలు చేసినట్లు తెలిసింది. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ,కార్మిక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ వైపు మరింత ఆకర్షించేందుకు కృషి చేస్తామని దయ్యాల దాసు ఈ సందర్భంగా తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీ సానుకూల వాతావరణంలో జరిగింది. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దయ్యాల దాసు తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రియమైన నాన్నకు,

కొన్నిసార్లు నా మనసులో ఉన్న గౌరవం, ప్రేమను మాటలుగా చెప్పలేకపోతున్నాను. అందుకే ఈ లేఖ రాస్తున్నాను. ప్రపంచానికి మీరు ఒక ఉపాధ్యాయుడు, ఒక నాయకుడు. కానీ నాకు మాత్రం మీరు నా నిజమైన సూపర్‌హీరో. నేను తరగతిలో కూర్చుని ఉన్నప్పటికీ, మీరు ఇంటికి ఎప్పుడు వస్తారో అని మనసులో టైమ్ లెక్కపెట్టుకుంటూనే ఉంటాను. మీపై ప్రజలు చూపించే గౌరవాన్ని చూసినప్పుడు నా హృదయం గర్వంతో నిండిపోతుంది. నా స్నేహితులు మీకు టీచర్స్ డే శుభాకాంక్షలు చెప్పినప్పుడు, చర్చిలోనూ, కాలేజీలోనూ మిమ్మల్ని చూసే వారి చూపుల్లో గౌరవం కనిపించినప్పుడు, నేను ఎంత అదృష్టవంతినో అర్థమవుతుంది. మీ విద్యార్థులు మిమ్మల్ని “సర్” అని, అమ్మను “మేడమ్” అని పిలిచినప్పుడు, గౌరవం, కష్టపడి పని చేయడం మీద నిలబడ్డ కుటుంబానికి నేను చెందినానని గర్వంగా అనిపిస్తుంది.

నాన్నా, మీరు మమ్మల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. అన్నకు, నాకు ఏమి కావాలో — కొన్నిసార్లు మాకు తెలియకముందే — మీరు గుర్తించే ఒక మాయాజాలం మీలో ఉన్నట్టుగా అనిపిస్తుంది. ప్రతిరోజూ కష్టపడి పని చేసి మా చదువుల ఖర్చులు చూసుకుంటున్నందుకు, మాకు భద్రతగా, ఆనందంగా ఉండే ఇంటిని ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పటివరకు నేను మీకు ఫాదర్స్ డే బహుమతి ఇవ్వలేకపోయినందుకు కొంచెం బాధగా ఉంది. ఎందుకంటే అమ్మకీ, అన్నకీ బహుమతులు ఎంపిక చేయడంలో ఎప్పుడూ మీరు నాకు సహాయం చేస్తారు. ఇది మీ త్యాగభావాన్ని చూపిస్తుంది. మీరు మాకు అన్నీ ఇస్తారు, కానీ ప్రతిఫలంగా ఏమీ ఆశించరు. అయినా దయచేసి నాకోసం వేచి ఉండండి. మీకూ, నిరంజన్ బాబాయి కి ఇవ్వడానికి ఒక ప్రత్యేకమైన బహుమతి కోసం నేను పొదుపు చేస్తున్నాను.

ఈ కుటుంబం కోసం మీరు చేస్తున్న ప్రతిదాన్నీ నేను చూస్తున్నాను. మీరు నా బలం, నా గురువు, నా హీరో — ఎప్పటికీ.

అంతులేని ప్రేమతో,
మీ కూతురు



రచన: శీతల్ సనా హనుమకొండ,
7వ తరగతి, ఇన్‌ఫెంట్ జీసస్ కాన్వెంట్ హై స్కూల్,రెడ్డి పాలెం, వరంగల్

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ముప్పారంలో మొదలైన మార్పు!

## గ్రామ పాలనకు కొత్త ఊపిరి పోస్తున్న సర్పంచ్



ధర్మసాగర్,జనవరి04(తెలంగాణ ముచ్చట్లు):

ముప్పారం గ్రామంలో మార్పు మొదలైంది. రెండేళ్లపాటు సర్పంచ్ లేకపోవడంతో పాలన స్థబ్దంగా మారిన ఈ గ్రామంలో ఇప్పుడు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ధర్మసాగర్ మండలం పరిధిలోని ముప్పారంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ గుంటిపల్లి రేణుక నాయకత్వంలో పాలనకు క్రమశిక్షణ, పనులకు వేగం వచ్చిందని గ్రామస్థులు భావిస్తున్నారు. ఎన్నికైన కొద్ది రోజుల్లోనే పాలన తీరులో వచ్చిన మార్పు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

### పదవి కాదు... బాధ్యతగా పాలన

సర్పంచ్ పదవిని అధికారంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ గ్రామాభివృద్ధికి స్పష్టమైన దృష్టితో రేణుక పనిచేస్తున్నారు. రోజువారీ పర్యవేక్షణ, అభివృద్ధి పనుల సమీక్షలు ఆమె పాలనలో ప్రధానంగా మారాయి. కార్యాలయానికి పరిమితం కాకుండా గ్రామ వీధుల్లో తిరుగుతూ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఆమె పని విధానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది.

### పారిశుద్ధ్యంతో మొదలైన మార్పు

గ్రామంలో మొదటగా పారిశుద్ధ్య రంగంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. రోజువారీ ఊడ్చడం, చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో గ్రామ ముఖచిత్రం మారుతోంది. పారిశుద్ధ్యాన్ని కేవలం శుభ్రతకే పరిమితం చేయకుండా ప్రజారోగ్యానికి పునాదిగా భావించాల్సిన అవసరంపై గ్రామస్థుల్లో అవగాహన పెరుగుతోంది.

### క్రమశిక్షణకు చిరునామాగా పంచాయతీ కార్యాలయం

పంచాయతీ కార్యాలయంలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు. గతంలో అనియతంగా సాగిన వ్యవస్థను సమయపాలనతో గాడిలో పెట్టి, ప్రతి ఉద్యోగి తన బాధ్యతను స్పష్టంగా నిర్వర్తించేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా కార్యాలయం మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, ప్రజలకు అవసరమైన సేవలు ఆలస్యం లేకుండా అందుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### గ్రామ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక

గ్రామ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు స్పష్టమైన ప్రణాళిక రూపొందిస్తున్నారు. తొలి సర్వసభ్య సమావేశంలోనే మౌలిక వసతులపై చర్చించి, గ్రామ పంచాయతీ భవనం, రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వైకుంఠ దామం అభివృద్ధి, వ్యవసాయం, మహిళల సాధికారత, యువత ఉపాధి కార్యక్రమాలపై దృష్టి సారించారు. ఇవి తాత్కాలిక అవసరాలకు మాత్రమే కాకుండా దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నవిగా రూపొందుతున్నాయి.

### ముందుచూపుతో మౌలిక వసతులపై దృష్టి

రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్య సదుపాయాలపై ముందుచూపుతో నిర్ణయాలు తీసుకుంటూ బడ్జెట్ వినియోగాన్ని, పనుల ప్రాధాన్యతను నిర్ణయిస్తున్నారు. ఈ రోజు తీసుకునే నిర్ణయాలే రేపటి గ్రామ భవిష్యత్తును నిర్మిస్తాయన్న ఆలోచనతో పాలన సాగుతోంది.

### ప్రజలతో నేరుగా అనుసంధానం

ప్రజలతో నేరుగా అనుసంధానం కొనసాగించడం రేణుక బలంగా మారింది. ఫోన్ ద్వారా, సమావేశాల ద్వారా, అవసరమైతే ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకుంటూ, అత్యవసర పరిస్థితుల్లో రాత్రి వేళల్లోనూ స్పందిస్తున్నారు. ఈ విధానం వల్ల గ్రామస్థుల్లో విశ్వాసం మరింత బలపడుతోంది.

### భారీ మెజారిటీ – నమ్మకానికి నిదర్శనం

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్థులు భారీ మెజారిటీతో గెలిపించడం తమపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని రేణుక భావిస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కడియం కావ్య హాజరవడం ఉత్సాహాన్ని నింపిందని, కడియం శ్రీహరి నుంచి లభించిన ప్రోత్సాహం అభివృద్ధి ప్రయాణానికి మరింత బలం ఇస్తోందని ఆమె తెలిపారు.



### "లక్ష్యం ఒక్కటే – ఆదర్శ ముప్పారం"

వ్యక్తిగత గుర్తింపుకంటే ముప్పారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేస్తున్న రేణుక, మాటలకంటే పనితోనే నాయకత్వాన్ని నిరూపిస్తున్నారు. క్రమశిక్షణ, అభివృద్ధి, ప్రజలపై నమ్మకంతో ముప్పారం ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది.



### రాష్ట్రంలోనే ముప్పారం గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతా

ముప్పారాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. గ్రామ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో, ప్రజల అవసరాలే కేంద్రంగా పాలన సాగుతుందన్నారు. మాటలకంటే పనితోనే మార్పు కనిపించేలా పనిచేస్తానని, గ్రామస్తుల సహకారంతో ముప్పారాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

-సర్పంచ్ రేణుక గుంటిపల్లి









## ప్రపంచ తెలుగు మహాసభలకు దేవులపల్లి రమేశ్‌కు ఆహ్వానం

హైదరాబాద్,జనవరి04(తెలంగాణ ముచ్చట్లు):



నంగునూర్ మండలం కేంద్రానికి చెందిన రచయిత, కవి, బీసీ గురుకుల, ఎంజేపీ తెలుగు అతిథి ఉపాధ్యాయుడు దేవులపల్లి రమేశ్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులో నిర్వహించనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం అందింది.
ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రపంచ తెలుగు మహాసభల సదస్సులో పాల్గొనవలసిందిగా పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, తెలుగు మహాసభల సమన్వయకర్తలు పి. రామచంద్ర రాజు, కొల్లి రమావతి ఆహ్వానం పంపారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనే అవకాశం రావడం ఆనందంగా ఉందని దేవులపల్లి రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతిబింబించే కవితా గానం చేయనున్నట్లు వెల్లడించారు.
తెలుగు భాష అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలందరిపై ఉందని అన్నారు.ఈ మహాసభలకు నారా చంద్రబాబు నాయుడుతో పాటు వివిధ రాష్ట్రాల మంత్రులు, వివిధ దేశాల నుంచి కవులు, కళాకారులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.



## లూయిస్ బ్రెయిల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హన్మకొండ,జనవరి04(తెలంగాణముచ్చట్లు):

హనుమకొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ అంధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిల్ 217వ జయంతి వేడుకలకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి లూయిస్ బ్రెయిల్ అని పేర్కొన్నారు. అంధులు కూడా సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలనే సంకల్పంతో ఆరు చుక్కలతో కూడిన బ్రెయిల్ లిపిని రూపొందించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు.
అంధులు ఎవరి మీద ఆధారపడకుండా స్వయం సమృద్ధిగా జీవిస్తూ, సమాజానికి తోడ్పడే స్థాయికి ఎదగడం అందరికీ ఆదర్శమని ఎంపీ పేర్కొన్నారు. అంధుల సంక్షేమానికి తనవంతుగా నిరంతరం కృషి చేస్తానని, వారి అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు



వెళ్తానని తెలిపారు. అంధుల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ అవసరమని పేర్కొంటూ, దాని నిర్మాణానికి తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే డిజేబుల్ అలవెన్సులు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కార్యక్రమంలో భాగంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి అంధులను సన్మానించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ భరత్ కుమార్, సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లింగయ్య, ఇతర నాయకులు, అంధ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వెనిజువెలా ఘటన.. భారత్ రియాక్షన్ ఇదే..!

హైదరాబాద్ , (తెలంగాణ ముచ్చట్లు):

వెనిజువెలాలో ప్రస్తుత పరిస్థితులపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసింది. వెనిజువెలాలోని ఇండియా ఎంబసీ అక్కడి భారతీయులకు అన్ని విధాలుగా సహాయం చేస్తుందని తెలిపింది.
శుక్రవారం వెనిజువెలాపై అమెరికా ఆకస్మిక దాడులు జరిపింది. ఆ దేశంలోని కరాకస్ నగరంపై మిసైళ్లతో విరుచుకపడింది. సైనికస్థావరాలు, జనావాసాలపై పెద్దఎత్తున దాడులు చేసింది. అనంతరం ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య సిలియా ఫ్లోరెస్‌నూ బందీలుగా పట్టుకొని న్యూయార్క్ తరలించింది. అయితే తాజాగా భారత్ ఈ ఘటనపై స్పందించింది. వెనిజువెలాపై దాడి చేయడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది.
ఈ ఘటనపై భారత్ స్పందిస్తూ... "ప్రస్తుతం వెనిజువెలాలో జరుగుతున్న పరిస్థితులపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. అక్కడ జరుగుతున్న పరిస్తితులను భారత్ నిశితంగా గమనిస్తుంది. ఇరువర్గాలు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి" అని భారత్ ప్రకటన విడుదల చేసింది. వెనిజువెలాలో శాంతి, స్థిరత్వం కోసం అక్కడి ప్రజలకు భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపింది.
అదేవిధంగా వెనిజువెలా, కారకస్‌లోని ఇండియా ఎంబసీ అక్కడి ప్రజలతో సంప్రదింపులు జరుపుతుందని తెలిపింది. ఎవైనా సమస్యలుంటే వెంటనే అక్కడి రాయభార కార్యాలయాన్ని సంప్రదించాలని అక్కడి భారత ప్రజలకు సూచించింది.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in